వసతి గృహాలను తనిఖీ చేసిన అధికారులు

విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలన

మల్హార్ : ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో

మహదేవపూర్/ మల్హార్/ కాటారం/ గణపురం/ మొగుళ్లపల్లి, నవంబర్ 23 : జిల్లాలోని వసతి గృహాలను శనివారం అధికారులు తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గణపురం మండలకేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలను ఎంపీడీవో భాస్కర్, కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల(బాలుర)ను ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, మల్హార్ మండలకేంద్రంలోని జీబీవీ పాఠశాలను డీఈవో రాజేందర్, మొగుళ్లపల్లి మండలం కొరికిశాల కే జీబీవీని మండల స్పెషల్ ఆఫీసర్ సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు హాస్టల్లో రిజిస్టర్లను, ఆహార నిల్వలను పరిశీలించారు. సౌకర్యాలు, వసతులపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆయా కార్యక్రమాల్లో మల్హార్ స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరి, ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, గణపురం పాఠశాల ప్రిన్సిపాల్ ఇమ్మడిశెట్టి తిరుపతి, మొగుళ్లపల్లి ఎంపీడీవో హుస్సేన్, ప్రిన్సిపాల్ బీ శైలజ, జీపీ కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, రమేశ్, విజేందర్, షగీర్ ఖాన్, సీఆర్పీ సమ్మయ్య పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో పోలీసుల హై అలర్ట్

వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై

పలిమెల, నవంబర్ 23 : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు, భద్రత దళాల మధ్య శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌తో అటవీ గ్రామాల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. మావోయిస్టుల కదలికలకు అడ్డుకట్ట వేసేందుకు గిరిజన గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. శనివారం లెంకలగడ్డ-పంకెన ప్రధాన రహదారిపై వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తులను విచారించి వదిలేశారు. కల్వర్టులు, వంతెనలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తమషారెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల్లో గోదావరి సరిహద్దు కావడంతో మావోయిస్టులు గోదావరి తీర ప్రాంత అడవుల్లో చేరి తల దాచుకొని దుశ్చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు

కృష్ణకాలనీ, నవంబర్ 23 : జిల్లా కోర్టు ఆవరణలో డిసెంబర్ 14న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పీ నారాయణబాబు అన్నారు. శనివారం న్యాయవాదులతో లోక్ అదాలత్‌పై సమన్వయ సమావేశం నిర్వహించగా జడ్జి హాజరై మాట్లాడారు. ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పోలీస్ స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని తెలిపారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రారావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జీ ప్రియాంక పాల్గొన్నారు.

ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

గణపురం, నవంబర్ 23 : మండలంలో ఓటరు నమోదు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, హాస్టళ్లను శనివారం తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి తనిఖీ చేశారు. మండలంలోని చెల్పూర్‌లో ప్రత్యేక ఓటరు నమోదు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక ఎస్సీ బాలురు, కస్తూర్బా గాంధీ బాలికలు, బీసీ బాలికల వసతి గృహాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్యతో కలిసి తనిఖీ చేశారు. నిర్వాహలు మధ్యాహ్న భోజన పథకంలో మోనూ అమలు చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కర్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ పరిశీలించారు. ధాన్యాన్ని త్వరగా మిల్లులకు ఎగుమతి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ రహమత్ భాషా, హెచ్ఎం దేసు సతీశ్‌కుమార్, సూపర్‌వైజర్ ఎండీ రహమద్ పాషా, బీఎల్‌వోలు, గ్రామస్తులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

కాటారం, నవంబర్ 23 : తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో కాటారం కేజీబీవీ విద్యార్థిని గాజుల మౌనిక జావెలిన్‌త్రో విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. డిసెంబర్ 1న మంచిర్యాల జిల్లాలో జరిగే అండర్-12 రాష్ట్రస్థాయి పోటీల్లో మౌనిక పాల్గొననుంది. ఈ సందర్భంగా మౌనికను ప్రిన్సిపాల్ చల్ల సునీత, పీఈటీ రాజేశ్వరి అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించాలని అన్నారు.

ఆహారం కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 23: సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ కేంద్రాలు, దవాఖానల్లో ఆహారం కలుషితం కాకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన ఆహారం అందించాలని అదేశించారు. ఆహారం కల్తీ కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేపట్టాలని సూచించాఉ. బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు నిల్వ ఉంచే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చికెన్, కోడి గుడ్లు, ఉల్లి పాయలు, కూరగాయలు నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తనిఖీలు చేసి నివేదికలు అందజేయాలని, నాణ్యత లేని ఆహార పదార్థాలతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మన పిల్లలు మాదిరిగా జాగ్రత్తగా చూడాలని స్పష్టం చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహూల్‌శర్మ

అంగన్‌వాడీల్లో పాలు, గుడ్లు, పప్పు, ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డీడబ్ల్యూవోను ఆదేశించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నాణ్యమైన వంట వండేలా అవగాహన కల్పించాలని, పరిశుభ్రత పాటించేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఎంహెచ్‌వో మధుసూదన్, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు శైలజ, సునీత, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్, ఆర్‌సీవోలు పాల్గొన్నారు.

పాఠశాలను మరో భవనంలోకి మార్చాలి..

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరో భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన వంటకాలు, స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్‌ను తనిఖీ చేశారు. ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని, భవన నిర్మాణం అసంపూర్తిగా ఉందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన డీఈవోతో ఫోన్‌లో మాట్లాడి పాఠశాలను మరో భవనంలోకి మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, చలికాలం దృష్ట్యా స్నానాలకు వేడినీరు అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫాం మాత్రమే ఇచ్చారని, మరో జత ఇవ్వాలని డీఈవోను ఆదేశించారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

రామప్పను సందర్శించిన గయానా దేశస్తులు

రామప్పలో శిల్పకళను చూస్తున్న గయానా దేశస్తులు

వెంకటాపూర్, నవంబర్ 23 : రామప్ప దేవాలయాన్ని శనివారం గయానాకు దేశానికి చెందిన 15మంది జర్నలిస్టులు సందర్శించారు. హైదరాబాద్‌లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న వారు శిక్షణలో భాగంగా ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాకతీయుల చరిత్ర, ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత టూరి జం గైడ్ వివరించారు. అనంతరం రామప్ప చెరువులో బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసీహెచ్‌ఆర్డీ అధికారులు వసంతలక్ష్మి, రవి, సతీశ్, స్థానిక ఎస్సై జక్కుల సతీశ్, ఆర్ఐ రమేశ్, పోలీసు, రెవెన్యూ, టూరిజం సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

చింతకానిలో పరామర్శిస్తున్న పుట్ట మధు

కాటారం, నవంబర్ 23 : మండలంలోని పలు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం పరామర్శించారు. గారెపల్లిలో ఇటీవల ప్రమాదంలో గాయపడిన పున్నం సతీశ్, చింతకానిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆత్కూరి వెంకటి, సుంకె నాగమణి కుటుంబాలను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల మృతి చెందిన దుర్గమ్మ, బానయ్య కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నాయకులు జక్కు రాకేశ్, జోడు శ్రీనివాస్, తోట జనార్దన్, పంతకాని సడవలి, కొండగొర్ల వెంకటస్వామి, మందల లక్ష్మారెడ్డి, గాలి సడవలి, అశోక్, రాజబాపు, శ్రీనివాస్, ప్రశాంత్, రాజమౌళి, రవి, బాలరాజు, మహేశ్, బాపు, రాజయ్య పాల్గొన్నారు.

ఘనంగా శతవసంతోత్సవ వేడుక

గోవిందరావుపేట, నవంబర్ 23 : గోవిందరావుపేట గ్రామంలోని అయ్యప్పస్వామి ఆలయంలో వైద్యవిద్వాన్ శ్రీమాన్ డాక్టర్ పోలవరపు సీతారామయ్య శత వసంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీఎంకే గాంధీ తండ్రి అయిన సీతారామయ్య 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయంలో కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు ఆయనను శాలువాలతో సత్కరించారు. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

100వ పుట్టిన రోజు సందర్భంగా సీతారామయ్యను సన్మానిసున్న బంధువులు, గ్రామస్తులు

రమేశ్, అర్జున్ కుటుంబాలకు ఎస్సీ పరామర్శ

పిల్లల చదువుకు పోలీసు శాఖ తరపున ఆర్థిక సాయం అందజేత

అర్జున్ భార్య సావిత్రికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్సీ

వాజేడు, నవంబర్ 23 : మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన మండలంలోని పెనుగోలు కాలనీ గ్రామానికి చెందిన ఉయిక రమేశ్, అర్జున్‌ల కుటుంబాలను శనివారం ఎస్సీ డాక్టర్ శబరీష్ పరామర్శించారు. అర్జున్ భార్య సావిత్రి, రమేశ్ భార్య రాంబాయి, వారి కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఇరు కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. పిల్లల చదువు, ఇంట్లో వారికి ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం తరుపున వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనవంతుగా పిల్లల చదువుకు కొంత నగదు అందజేసి మృతుల కుటుంబాలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎస్సీ వెంట వెంకటాపురం సీఐ బండారు కుమార్, వాజేడు ఎస్సై రుద్రారపు హరీశ్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

పరుగు పందెం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

కృష్ణకాలనీ, నవంబర్ 23 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సీఐ డీ నరేశ్ కుమార్ అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ క్రీడా మైదానంలో బాల, బాలికలకు సబ్ జూ నియర్స్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. జాతీయ స్థాయి క్రీడాకారులకు ఉద్యోగరంగాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశామన్నారు. డిసెంబర్ 1న మంచిర్యాల జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొప్పూరి చిన్న రాజయ్య, ఉపాధ్యక్షులు పర్స శ్రీనివాస్, జాగరి అజయ్ యాదవ్, జాయింట్ సెక్రటరీలు సాంబమూర్తి, బీ ప్రసాద్, కోశాధికారి బెడిక రాజయ్య, కోచ్ ఐశ్వర్య, పీఈటీలు వీరన్న, రాణి, గౌస్ పాషా, నిరంజన్‌రెడ్డి, రవికుమార్, రాజన్న, పూర్ణిమ, మమత, గౌతమి, శ్రీవిద్య పాల్గొన్నారు.

ధర్మారావుపేటలో యోగా సెంటర్ ప్రారంభం

యోగా సెంటర్‌ను ప్రారంభిస్తున్న సదానందం

గణపురం, నవంబర్ 23 : మండలంలోని ధర్మారావుపేటలో యోగా కేంద్రాన్ని ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా జిల్లాకు మొదటి విడుతలో ఎనిమిది యోగా సెంటర్లు మంజూరు కాగా శనివారం ధర్మారావుపేటలో ప్రారంభించారు. పురుషుల విభాగానికి పూజరి విజయభాస్కర్, మహిళా విభాగానికి వసంత యోగా మాస్టర్లుగా ప్రభుత్వం నియమించిందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆకుల సుభాశ్, వాల నర్సింగరావు, ఆకుల రవీందర్, పోతుల విజేందర్, ఆకుల సదానందం, దామోదర్, జలపారపు సాయిలు, దూలం శంకర్, గండు శ్రీధర్, శ్రీనివాస్, బెనికి రాజు, పాలకుర్తి సుభాష్, గంపల వేణు తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా చూడాలి

భూపాలపల్లి జడ్పీ సీఈవో విజయలక్ష్మి

మహదేవపూర్, నవంబర్ 23 : సర్వేలో సేకరించిన వివరాల ఆన్లైన్ డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు పాటించాలని జడ్పీ సీఈవో విజయలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీని ఆమె పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ముమ్మరంగా ఆరుతడి పంటల సాగు

వాజేడు, నవంబర్ 23 : మండలంలో యాసంగిలో ఒకవైపు వరి పంటసాగుతోపాటు మరోవైపు రైతులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుపై దృష్టిసారించారు. మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో ప్రస్తుతం మినుము, పెసర, కంది, బోబ్బెర్లు, జనుము, వేరుశనగ, మక్కజొన్న, అపరాలు తదితర ఆరుతడి పంటలను అంతర పంటలుగా సాగుచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో అపరాలకు మంచి ధర పలుకుతున్నది. అలాగే క్వింటా మినుములు రూ.8వేలకు పైగా ధర పలుకుతుండడంతో రైతులు వీటి సాగుకు మొగ్గు చూపుతున్నారు.

కోమటిపల్లి పాఠశాలలో మాక్ పోలింగ్

మంగపేట, నవంబర్ 23 : మండలంలోని కోమటిపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం సాయంత్రం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో పోదెం మేనక మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై పూర్తిగా అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో మాక్‌పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం బ్రహ్మచారి, ఉపాధ్యాయులు బిక్కులాల్, వేణు, చెంచయ్య పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులం పరిశీలన

ములుగురూరల్, నవంబర్ 23 : ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకులాన్ని జిల్లా మైనార్టీశాఖ అధికారి రవీందర్ శనివారం తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను ప్రిన్సిపాల్ శ్రీలతను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

డాటా ఎంట్రీ బాధ్యతల నుంచి మినహాయించాలి

ములుగురూరల్, నవంబర్ 23 : సమగ్ర సర్వేలో భాగంగా ఉపాధ్యాయులకు డాటా ఎంట్రీ బాధ్యతల నుంచి మినహాయించాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ప్రస్తుతం డాటా ఎంట్రీ బాధ్యతలను కూడా ఉపాధ్యాయులపై వేయడం వలన ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు బోధన అందే పరిస్థితి లేదని అన్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా తయారైందన్నారు. ఉపాధ్యాయులకు సర్వే బాధ్యతల నుంచి తప్పించాలని కోరారు.

కేజీబీవీని సందర్శించిన జీసీడీవో రమాదేవి

వాజేడు, నవంబర్ 23 : జంగాలపల్లిలోని కస్తూర్బా గాంధీ(కేజీబీవీ) బాలికల విద్యాలయాన్ని జీసీడీవో జీ రమాదేవి శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. వంటశాలలో ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి సుజాత, సీఆర్టీలు తదితరులు పాల్గొన్నారు.

27న సదరం క్యాంపు

కృష్ణకాలనీ, నవంబర్ 23: జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27న ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నరేశ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంపునకు హాజరయ్యే దివ్యాంగులు సదరం రెన్యువల్, కొత్త దరఖాస్తులు చేసుకునే వారు జిల్లాలోని మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. వారు మాత్రమే క్యాంపునకు హాజరుకావాలన్నారు. సంబంధిత డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్స్ జారీ చేయనున్నట్లు చెప్పారు.

పశు గణాభివృద్ధికి కృత్రిమ గర్భ ధారణే మేలు

చిట్యాల, నవంబర్ 23 : పశు గణాభివృద్ధికి, మేలురకమైన పశు సంపద పెంపునకు కృత్రిమ గర్భాధారణే పద్ధతే మేలని పశు వైద్యాధికారి, ఏడీ వెంకన్న అన్నారు. శనివారం ఆయన తిరుమలాపూర్‌లో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పశువులు ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భధారణ చేయిస్తే మేలు జాతి ఆడదూడలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ శిబిరంలో 34 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. పశు వైద్యాధికారులు అజయ్, మైథిలి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ప్రకాశ్‌రెడ్డి, గోపాలమిత్ర లక్ష్మణ్, పశువైద్య సిబ్బంది సుజాత, కరుణాకర్ పాల్గొన్నారు.

ఇసుక లారీలు, ట్రాక్టర్ల పట్టివేత

మహదేవపూర్/ చిట్యాల, నవంబర్ 23 : అధిక లోడ్‌తో వెళ్తున్న రెండు ఇసుక లారీలు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మహదేవపూర్, చిట్యాల ఎస్సైలు కే పవన్‌కుమార్, శ్రావణ్‌కుమార్ తెలిపారు. మహదేవపూర్ మండలం కుదురుపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలను చేపడుతుండగా పూసుకుపల్లి క్వారీ నుంచి వస్తున్న ఇసుక లారీల వే బిల్లులను తనిఖీ చేయగా, నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుకను కలిగి ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. వెంటనే లారీలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే చిట్యాల మండలం నైన్‌పాక గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ట్రాక్టర్ ఓనర్ కం డ్రైవర్లు అయినా దామరంచపల్లికి చెందిన బండి కిరణ్, రేగొండకు చెందిన పట్టెం శంకర్, రాయపల్లికి చెందిన నీటూరి లింగారావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్సై సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ సురేందర్, యాకయ్య, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం, నాగరాజు, సందీప్ పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

ఏటూరునాగారం, నవంబర్ 23 : మండలకేంద్రంలోని దుకాణాల్లో చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల బెల్టుషాపుల్లో చోరీకి పాల్పడిన మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్‌కు చెందిన నరేశ్, అరవింద్, తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన సందీప్‌లను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు వారు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

గణపురం, నవంబర్ 23 : మండలంలోని చెల్పూర్ గ్రామీణ వికాస బ్యాంక్ సమీపంలో శనివారం రాత్రి అతివేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో జాన్ మొహ్మద్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. పరకాల నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. జాన్ మహ్మద్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు.

బస్టాండ్‌లో వృద్ధుడి ఆత్మహత్య

గణపురం, నవంబర్ 23 : మండలకేంద్రానికి చెందిన అమ్మకొంరయ్య (75) శనివారం గణపురం బస్టాండ్‌లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించి ప్రయాణికులు 108కు సమాచారం అందించి ఆటోలో పీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే కొంరయ్య పరిస్థితి విషమించడంతో 108 వాహనంలో భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులే కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య రాజక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రేఖ అశోక్ చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల